నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను.. విజయవంతం చేయండి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి.ఏ రాములు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

శనివారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభలు విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా నాయకులు కిల్లె గోపాల్, ఎన్ కురుమూర్తి, పద్మ, బి చంద్రకాంత్, రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 25న జరిగే బహిరంగ సభకు పట్టణం, గ్రామాల నుంచి ముఖ్య కార్యకర్తల ఒదరూ తరలి వెళ్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభలో పార్టీ అఖిల భారత నాయకులు బృందా కరత్, బీవీ రాఘవులు, విజయ రాఘవన్ , రాష్ట్ర కార్యదర్శి తమ్మి నేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు ఎస్ వీరయ్య, సీతారాములు, జి నాగయ్య తదితరులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. చుక్కా రాములు అధ్యక్షత వహిస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, రాష్ట్రంలో ప్రజలు ప్రధానంగా రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు విద్యార్థి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు సామాజిక ఆర్థిక సమస్యలు కూడా చర్చించుకోవడం జరుగుతుందని చెప్పారు. సీపీఐ(ఎం) మహాసభలు ఇతర పార్టీల ఈ విధంగా కాకుండా ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్నవని అన్నారు. గత మూడు సంవత్సరాలలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు సమీక్షించి వచ్చే మరో మూడు సంవత్సరాలకు ప్రజా సమస్యలపై ఉద్యమాలకు రూపకల్పన చేస్తారని పార్టీ విస్తరణకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తారని తెలిపారు. మహాసభల అనంతరం మహాసభల నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ఆ సందర్భంగా సెమినార్లు, స్టడీ సర్కిల్స్ నిర్వహిస్తారని తెలిపారు.

నవతెలంగాణ - జడ్చర్ల



జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి..లో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా జడ్చర్ల మండలం చిన్న ఆదిరాల, నాగసాల గ్రామాలలో .. మాస్ ఫండ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) జడ్చర్ల మండల కార్యదర్శి పీ. జగన్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా సీపీఐ(ఎం) రాష్ట్ర మహా సభలు జరుగుచున్నాయని, ఈ రాష్ట్ర మహాసభలు ప్రతి మూడు సంవత్స రాలకు ఓసారి జరుగుతాయని అన్నారు. చిన్న ఆదిరాల, నాగసాల గ్రామాలలో మహాసభల ప్రచారం నిర్వహిస్తూ రూ 20000 వేలను మాస్ పండు ద్వారా ప్రజలు విరాళాలు ఇచ్చారని జిల్లా మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శ్రేణులు ఈర్లపల్లి యాదయ్య, జయ రాములు, వెంకటయ్య పోలే కృష్ణయ్య, చెన్నయ్య, బాల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను .. సద్వినియోగం చేసుకోవాలి : పరిగిఎమ్మెల్యే

నవతెలంగాణ- గండీడ్

రైతులు ఆగ్రో రైతు సేవా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు, ఎరువులను పొందాలని పరిగిఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి రైతులకు సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందించాలనే లక్ష్యంతో నకిలీ విత్తనాల వ్యాపారాలను రూపుమాపేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొం దించి అమలు చేస్తుందన్నారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై బెల్ట్‌ల అందజేత

నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని అమ్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులైన నర్సింలు, సుశీల ఇద్దరు అదే పాఠశాలలో చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సందర్భంగా తమ పాఠశాలకు ఏదైనా సేవ చేయాలనే సదుద్దేశంతో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గుర్తింపు కార్డులు టైం బెల్ట్ లను శుక్రవారం ప్రధానం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని, ప్రస్తుతం చదువుకునే విద్యార్థులు కూడా ఉన్నత విద్యను అభ్యసించి నేటి బాలలే రేపటి పౌరులుగా ఉన్నత స్థాయిలో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగ్య నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శాలువా చారి శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యాయులు గ్రామపెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తెగి.. కంది పంట దగ్ధం

నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని మెట్టుగడ్డ తండా చెందిన బాబు నాయక్ పొలంలో విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తెగిపడి ఆ రైతు పొలంలో వేసిన కంది పంట ఎకరంనర కాలి బూడిదైపోయింది .దాదాపు రైతుకు భారీగా ఆస్తి నష్టం కలిగిందని రైతు భావోద్వేగానికి లోనై ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు. వేసిన పంట చేతికొచ్చిన సమయంలో ఇలా బూడిద బూడిదైపోయిందని తన కుటుంబం పేద కుటుంబం అని పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల.. అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ - నవాబ్ పేట

సైబర్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ విక్రమ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సైబర్ క్రైమ్,రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వినియోగదారులకు పలు రకాల సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. రోడ్డు మార్గంలో ప్రయాణించే సమయంలో డ్రైవర్ భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కారులో అయితే సీటు బెల్టు ,ద్విచక్ర వాహనంపై అయితే హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల బారిన పడకుండా ఉండోచ్చు అని అన్నారు. తమ మొబైల్ ఫోన్లకు అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు,ఈ మేయిల్స్, లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ నేరస్తుల నుంచి వచ్చే కాల్స్ మెసేజ్లు క్లిక్ చేయవద్దని చెప్పారు. అనుమానాస్పద ఫోన్స్ సందేశాలపై (cybercrime.gov.in) లో తక్షణమే ఫిర్యాదు చేయాలని, సైబర్ నేరస్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తక్షణమే వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ , వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుకు.. ఇందిరమ్మ కమిటీలు సహకరించాలి

- తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాంనాయక్

నవతెలంగాణ - నవాబ్‌పేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల జారీ అనే నాలుగు పథకాలను అమలు చేసేం దుకు ఇందిరమ్మ కమిటీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్దలు సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో జయరాం నాయక్ కోరారు. పలు గ్రామా ల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు సంబంధించిన ప్రత్యేక కమిటీల అధికారులు లబ్ది దారుల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోయే నాలుగు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. నవాబ్ పేట మండలంలోని 54 గ్రామం పంచాయతీలలో ఈ నాలుగు రోజుల గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లు 966,రైతు భరోసా38,రేషన్ కార్డులు1693,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా86 కొత్త దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీల సభ్యులు, ఆయా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు గ్రామాల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఈనెల 26వ తేదీ నుంచి గ్రామ సభల ద్వారా ఎంపికైన లబ్దిదారులకు నాలుగు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బేక్కరి అనిత మధు సూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హన్వాడ మండలం ఎల్లంబాయితండా గ్రామంలో గ్రామ సభకు హాజరైన మహ బూబ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హాజరై మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు ఈ నెల 26వ తేది ఆదివారం నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల నిలబడుతుందని, పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వి.మహేందర్ గారు, మండల మహిళా అధ్యక్షురాలు నవనీతమ్మ, కిష్టంపల్లి చెన్నయ్య యాదవ్, చందర్ నాయక్, సత్యం, వెంకటేష్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో .. జవాబులు లేని ప్రశ్నలు

- అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు
- అధికార పార్టీ వారికే పథకాలంటూ ప్రకటనలు
- నీళ్లు నములుతున్న అధికారులు
- గ్రామసభలకు ముందే

అర్హుల జాబితా తయారు చేశారంటూ ఆందోళనలు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గామసభలకు ముందే కాంగ్రెస్ నాయకులు రేషన్‌కార్డులు, ఇంది రమ్మ ఇండ్లకు సంబంధించిన లిస్టులు తయారు చేశారట గదా అన్ని తయారు చేసుకొని ఇప్పుడు గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారు. అధికార పార్టీకి చెందిన వారికే పథకాలు అంటూ ఎమ్మెల్యేలే అంటుంటే మీరు గ్రామ సభలు పెట్టి ఏమి ప్రయోజనం. ఇప్పటికే నాలుగు సార్లు ఇందిరమ్మ ఇంటికోసం సర్వే చేశారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు గ్రామాల్లో తిరుగుడు అంటూ గ్రామ ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు అధికారులు నీళ్ల నములు తున్నారు. పథకాల అమలులో పారదర్శకత పాటిస్తామని నాయకులు చెబుతున్నా... ప్రజలు విశ్వసించడం లేదు. అర్హులకు పథకాలు అందకపోతే ఆందోళన చేపడతామని పలు పార్టీల నాయకులు హెచ్చరిస్తున్నారు. పాలమూరు జిల్లాలో గ్రామసభల సందడి నెలకొంది. ఈ సభల్లో లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు అధికారులు నీళ్ల నములుతున్నారు. ఇప్పటికే లబ్ధిదారులు ఎంపిక జరిగిపోయిందని కాంగ్రెస్ నాయకులు లిస్టులు చూయిస్తున్నారని అంతా అయిపోయిన తర్వాత గ్రామసభలు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా బిజనపల్లిలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తెలంగాణలో అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటికే మూడు సార్లు లబ్ధిదారుల చేత దరఖాస్తులు తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ దరఖాస్తులు తీసుకోవడం వల్ల ఏం ప్రయోజనం అని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి చేసిన ప్రకటన దుమారం లేపుతోంది. కాంగ్రెస్ కార్యకర్తలు తయారు చేసిన లిస్టులనే ఇక్కడ పరిగణలోకి తీసుకుంటామని గ్రామసభలు ఉత్తవేనని చెప్పడంతో లబ్ధిదారుల అను మానాలకు మరింత ఊతం ఇస్తోంది. ఉమ్మడి జిల్లాలో గ్రామ సభలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ఏ ఒక్క లబ్ధిదారుడికి ఊరట లబించడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో 468 గ్రామపంచాయితీలు ఉన్నాయి. నాగర్‌కర్నూల్‌లో 461, వనపర్తిలో 255, నారాయణపేటలో 280, గద్వాల జిల్లాలో 255 గ్రామక పంచాయితీలు ఉన్నాయి. వీటితో పాటు మరో 4వేలకు పైగానే ఆవాసాలు ఉన్నాయి. ఈ గ్రా మాల పరిధిలో అధికారులు ఏర్పాటు చేసిన సభల్లో ఏ ఒక్క సమస్య పరిష్కారం కావడం లేదని వ్యక్తం అవుతున్నాయి. 19 మున్సిపాల్టీలు ఉన్నాయి. వీటిలో ఎమ్మెల్యేలు ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇప్పటికే లిస్టులు తయారు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా లిస్టులను తయారు చేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయక తప్పదని హెచ్చరిస్తున్నారు.

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి..

ప్రభుత్వం పథకాల అమలులో పారదర్శకత పాటించాలి. ముఖ్యంగా



కాంగ్రెస్ వారికే పథకాలు అంటూ వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వాలి. నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ తరుపున పోరా డుతాం. ఇందిరమ్మ, రేషన్‌కార్డులుతో పాటు భరోసా పథకాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయా ల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ నాయ కులు లిస్టులు తయారు చేయడం అనేది అప్రజాస్వామికం. ఇలాంటి పరిణా మాలు ఎన్నడూ జరగలేదు. పేదల పథకాల విషయంలో ఆటలు ఆడుకోవద్దు.

– బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కొల్లాపూర్.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం. మహబూబ్ నగర్ నియోజక వర్గంలోని, హన్వాడ మండలం లోని కొత్తపేట లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజాపాలన గ్రామ సభ లో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు కోసం ప్రతి ఒక్కరి నుంచి అధికారులు దరఖాస్తులు తీసు కొంటారని చెప్పారు. ఏ ఒక్క పేదవాడు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలు మార్లు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేం దుకు , అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా తో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏకకాలంలో ఏ ప్రభుత్వం కూడా చేయనిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ని ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేశామని, మహిళల కోసం ఉచితంగా బస్సు ప్రయా ణం కల్పించామని గుర్తు చేశారు. పేదవారికి ఇంది రమ్మ ప్రభుత్వం అండగా నిలబడుతుందని , ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ కూడా న్యాయం జరుగు తుందని తెలిపారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అర్హులైన అందరికీ అందించడం జరుగు తుంద న్నారు. దరఖాస్తు పెట్టుకొనని వారు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , డీ.అర్.డీ.ఓ నర్సింహులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీసీసీ కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మక్సూద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాలికలను కాపాడుకునే బాధ్యత అందరిదీ

- ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జీ. బీ.పాపిరెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



బాలికలను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాదికర సంస్థ చైర్మన్ బీ.పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధి కార సంస్థల ఆదేశాల మేరకు జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ లైన్ హైస్కూల్ లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ బాలల హక్కులు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. బాలికల పట్ల చిన్నచూపు చూడవద్దని సూచించారు. బాలికలకు ఏ సమస్య వచ్చినా మొదటగా తల్లికి చెప్పాలని, స్కూల్ లో టీచర్ కు చెప్పాలని సూచించారు. గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే 1098 కు ఫోన్ చేసి చెప్పాలన్నారు. బాలికల హక్కులను హరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు పాజిటివ్ ఆలోచనలను దిన చర్యగా అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నామనే ఆందోళన అవసరం లేదని, మంచి క్వాలిఫైడ్ టీచర్లు ఇక్కడ ఉన్నారని అన్నారు. మేమంతా ఈ స్థాయికి వచ్చామంటే ప్రభుత్వ స్కూల్ లో చదువుకుంటేనే సాధ్యమైందన్నారు. అనవసర విషయాలపై ఆలోచనలు పెట్టుకోకుండా చదువ పై దృష్టి పెట్టి తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవే ర్చాలన్నారు. బాలికల హక్కులు, రక్షణ, సంరక్షణ కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ డీ.ఇందిర తెలిపారు. స్కూల్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన, ఆపద వచ్చిన కమిటీ సభ్యులకు దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఫోక్సో చట్టం, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో విద్యాశాఖ ఏఎమ్ఓ డి.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సెక్రటరీ రా మ్నాథ్ గౌడ్, సీనియర్ న్యాయవాది రవికుమార్ యాదవ్, డీసీపీఓ నర్మద, పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ, చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులు పల్లెమోని యా దయ్య, నాగభూషణం, శివన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించారు.

ఆ నలుగురే తెలంగాణ విధ్వంసానికి కారణం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



కల్వకుంట్ల కుటుంబంలోని ఆ నలుగురే తెలంగాణ విధ్వంసానికి కారణం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ధ్వజంఎత్తారు. శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో చేస్తున్న అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి అర్థం అవుతుందని , గౌరవ ముఖ్య మంత్రి, మంత్రివర్గం సభ్యులు, ఎమ్మెల్యేలు ప్రజల మధ్యే ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నారని ఆయన అన్నారు. 11000 గ్రామాల్లో గ్రామ సభలు విజయవంతం గా జరిగినట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక లక్ష 78 వేల కోట్ల రూపాయలకు ఒప్పందాలు చేసుకోవడంతో భారతదేశం ఆశ్చర్య పోయిందని, 2018-2023 మధ్య బీఆర్ఎస్ పార్టీ తెచ్చిన పెట్టుబడులు కేవలం 25 వేల కోట్లే అని, అదే 14 నెలల వ్యవధిలో 2,19,182 కోట్ల రూపాయల పెట్టుబడులు రేవంత్ రెడ్డి సారథ్యంలో , తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని గుర్తు చేశారు. ఇక్కడ దోచుకున్న సొత్తు అక్కడ దాచు కోవడానికి విదేశీపర్యటనల పేరుతో కేటీఆర్ విదేశీ పర్యటనలు చేశారని ఆరోపించారు. మొదటి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటన లో 40 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అప్పుడు కూడా బీఆర్ఎస్ పార్టీ పేయిడ్ చానల్స్ ఎన్నో కథనాలు ప్రసారం చేశాయని ఎద్దేవా చేశాయని, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కంటే కూడా అధికంగా పెట్టుబడులు మన తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నాయని, అందుకు కారణం కూడా లేకపోలేదని నిజాయితీ తో కూడు కున్న పాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం పైన పాల కులకు ఉన్న ఆకాంక్ష వలన మనకు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి , ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు 24 గంటలు కష్టప డుతున్నారని, అందుకే పెద్ద మొత్తంలో రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. హైదరాబాద్ లో ఎంఓయులు చేసుకొంటే ప్రపంచస్థాయి లో మన సత్తా ఎవరికి తెలియదని, ప్రపంచ వేదికపై ఒప్పం దాలు చేసుకొంటే ఇన్వెస్టర్లకు నమ్మకం పెరుగు తుందనే విషయం కూడా కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే మన తెలంగాణ బిడ్డలకు 50 వేల ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ తెస్తున్నా , స్పోర్ట్స్ యునివర్సిటీ తెస్తు న్నా సహించలేకపోతున్నారని మండిపడ్డారు. మన తెలంగాణ బిడ్డలు ఒలింపిక్ లో పతకాలు సాధిం చాలంటే హేళన చేస్తున్నారని, అవకాశాలు కల్పిస్తే తెలంగాణ బిడ్డలు ఏదైనా సాధిస్తారని ఆయన స్పష్టం చేశారు. 90శాతం గ్రామాల్లో గ్రామ సభలు విజయ వంతం అయ్యాయని, కొన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు రాజకీయాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, నిజాయితీతో పనిచేసే వారిని మాత్రమే ఈ తెలంగాణ ప్రజలు నమ్ముతారని ఆయన చెప్పా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్ పాల్గొన్నారు.

కాలేజీ స్థలాన్ని.. స్టేడియానికి ఇవ్వొద్దు

- దళిత సంఘాల నాయకులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, పక్కన ఉన్న ఎస్సీ కాలేజీ హాస్టల్ బిల్డింగు స్థలాన్ని, స్టేడియం గ్రౌండ్ కి ఇవ్వవద్దని దళిత సంఘాల నాయకులు కలెక్టర్ కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా, కేవీపీఎస్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఎం.కుర్మయ్య,, రాష్ట్ర అధ్యక్షులు కంచన లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ ఆర్అర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, సింగిరెడ్డి పరమేశ్వరి మాదిగ, బహుజన మహనీయుల శోభయాత్ర, జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మాణిక్యం రాజు, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాల్, జై భీమ్ సేన జిల్లా అధ్యక్షులు కాలే నరేందర్, దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రభుత్వ భూములు వేల ఎకరాలు ఉన్నాయని. వాటిలో 50 ఎకరాలు స్టేడియం కు, స్పోర్ట్స్ అథారిటీ వాళ్లు అడగకుండా, ఎస్సీ విద్యార్థులు చదువుకునే, స్థలం కావాలని అడిగి, దళిత మహిళలు చదువుకు దూరం చేసే ఆలోచన ప్రేమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ స్థలంలో గతంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఐదు అంతస్తులతో బిల్డింగ్ నిర్మించాలని, రాష్ట్ర కమిషనర్ కు ప్రతిపాదన పంపారు 2023లో, ఆ ప్రతిపాదన అమలు చేసి అక్కడ నిర్మాణం జరిపేందుకు, జిల్లా అధికారులు రాజకీయ నాయకులు, కృషి చేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ, పేద దళిత మహిళలు చదువుకునేందుకు, తప్పకుండా కృషి చేస్తానని, హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు.

ముగిసిన కొర్ర తండా గ్రామసభ

నవతెలంగాణ - రాజాపూర్

మండల కేంద్రంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొర్ర తండా గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వంటి పథకాలలో ప్రజలు నమోదు చేసుకున్న కూడా పేర్లు రాని వారిని గుర్తించి మరల ఆయా పథకాలకు అరులైన వారి దగ్గర నుంచి దరఖాస్తు తీసుకున్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఏవో ప్రదీప్ కుమార్ వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఆర్ఐ మంజుల వివరించారు.తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు పెట్టుకున్నా కూడా లిస్టులో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేర్లు రాలేదని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని, ఆరులందరికీ ఉపయోగపడేలా తగు జాగ్రత్తలు తీసుకు ంటా మన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్ మండల అధికారుల బృందం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లైట్ల ఏర్పాటుపై పరిశీలన

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు.. జడ్చర్ల రైల్వే అండర్ పాస్ గాంధీ విగ్రహం నుంచి బాదేపల్లి పోస్ట్ ఆఫీస్ వరకు చీకటిగా ఉన్నందున లైట్లు ఏర్పాటు చేయుటకు అంచ నాలు రూపొందించుటకు శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి , జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నరసింహులు , వార్డు కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్,కోట్ల ప్రశాంత్ రెడ్డి, కుమ్మరి రాజు తదితరులు మున్సిపల్ సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్ సాదిక్, ఎలక్ట్రీషన్లు ఆకుల వెంకటేష్, ఎండి కరీము లకు అంచనాలు తయారు చేయాలని ఆదేశాలిచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్, చైర్ పర్సన్ మాట్లాడుతూ లైట్లు ఏర్పాటు చేయుటకు రైల్వే శాఖ నుంచి ఏమైనా నిధులు కేటాయిస్తారా లేదా అని రైల్వే శాఖ ఇంజినీర్ అధికారులను తెలుసుకొని మున్సిపల్ ఫండ్ నుంచి లైట్లు త్వరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో .. గాయపడ్డ నిరంజన్ మృతి

- నివాళులర్పించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ యువ నాయకుడు పిట్టల నిరంజన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి అమీర్ పేట్ వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున చనిపోయారు అని అతని కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ మృతిపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.





ఆర్టిజన్స్ చేస్తున్న రిలే నిరాహార దీక్ష విరమణ

• నిమ్మరసం అందజేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

టీవీ ఏసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి సర్కిల్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్నటువంటి ఆర్టిజన్ ఉద్యోగులను సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఐదవ రోజున నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరు చేస్తున్నటువంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి శాశ్వత ఉద్యోగులతో పాటు సమానంగా పనిచేస్తున్నటువంటి వీరిని వెంటనే కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రెగ్యులర్ చేశామని చెప్పి వీరికి మోసం చేసిందని, విద్య అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కానీ వారికి ఇప్పటివరకు న్యాయం జరిదిలేదని, విద్యుత్ సంస్థలో 15 నుంచి 20ఏళ్ల నుంచి పని చేస్తున్నారన్నారు. వీరిని యాజమాన్యం శ్రమ దోపిడీ చేస్తుందని, ఆర్టిజన్స్ ను వెంటనే కన్వర్షన్ చేయాలని లేని పక్షంలో విద్యుత్ రంగంలో ఉన్నటువంటి అన్ని యూనియన్లు కలుపుకొని పోయి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. దానికి గాను సీఐటీయూ అగ్ర భాగాన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎల్.ఆనంద్ గౌడ్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు బి.రామకృష్ణ, ఎండి. మస్తాన్, బాలరాజు తదితరులు ఉన్నారు.

30న పాత వస్తువుల వేలంపాట

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా పోలీసు కార్యాలయంలో వినియోగించినటువంటి వివిధ రకాల పాత సామాన్లను ఈనెల 30న బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలకు ఉపయోగించినటువంటి పాత వస్తువులు జనరేటర్లు, కంప్యూటర్లు, ట్యాబులు, ఐరన్ బీరువాలు, ఐరన్ రేకులు, ఐరన్ మంచాలు, ఐరన్ బెంచీలు, ఐరన్ కుర్చీలు, ఫైబర్ కుర్చీలు, వుడ్ టేబుళ్లు, పోలీసుల పాత టెంట్లు, బ్యాటరీలు వివిధ రకాల సామాన్లను ఈనెల 30న జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఉదయం 11గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్ జిరాక్స్ సమర్పించి బహిరంగ వేలంలో పాల్గొనాలని, వేలంలో పాల్గొనదలచిన వారు వేలం వేసే పాత సామాన్లను చూసుకునేందుకు ముందుగా వెసులుబాటు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు సాయుధ దళ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడును సమర్పించాలని, మా ఫోన్ నెంబర్ 9441484761, 8712544068, 8712543992 లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

రైతు భరోసా కోసం దరఖాస్తుల స్వీకరణ

• ఏఈఓలు అనిత, సింధూజ, రజిని

నవతెలంగాణ - మదనాపురం



మండలంలోని ఆయా గ్రామాల రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి 1-1-2025 లోపు కొత్తగా భూమి పట్టా పాస్ బుక్ వచ్చినవారు అప్లై చేసుకోవాలని, మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ అధికారినీలు అనిత, సింధూజ, రజిని తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ మండల రైతులకు కొన్ని సూచనలు చేశారు. రైతు భరోసా కోసం దరఖాస్తులు ఇచ్చేవారు భూమి పట్టా పాస్ బుక్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు ఆయా క్లస్టర్ల ఏఈఓలకు అందజేయాలని వెల్లడించారు. మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులను అధికారులకు సమర్పించాలని సూచించారు.

రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన వికలాంగుల సంఘం నాయకులు

నవతెలంగాణ - వీపనగండ్ల



తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం అధ్యక్షులు ఎస్.భానుకుమార్, మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి మండలంలో ఉన్న వికలాంగుల సమస్యల గురించి చైర్మన్ దృష్టికి వెళ్లారు. గత ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయడం జరిగిందని, సంక్షేమ పథకాల ట్రై సైకిల్, బ్యాటరీ సైకిల్, స్కూటీలు లాప్టాప్‌లు మంజూరు చేయడానికి 80 శాతం వికలత్వం ఉండాలని నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు. దీంతో విక లాంగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనను తొలగించి 40శాతానికి కుదించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ వికలాంగుల సమస్యల కోసం కూడా తాను కృషి చేస్తున్నానని చైర్మన్ అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు మోగిస్తాం.. ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం..

• పెబ్బేరులో డప్పు స్వామి రథయాత్రకు ఘన స్వాగతం

నవతెలంగాణ - పెబ్బేరు



వెయ్యి గొంతుకలతో లక్ష డప్పులు మోగించి ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రథయాత్ర సారథి డప్పు స్వామి అన్నారు. శుక్ర వారం పెబ్బేరు మండలానికి చేరుకున్న రథయాత్రకు దండోరా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. యాత్ర రంగాపూర్, పెబ్బేరు పురపాలక కేంద్రం తో పాటు, కంచిరావుపల్లి మీదుగా సాగింది. పెబ్బేరు పురపాలక కేంద్రంలోని కర్రెమ్మ గుడి దగ్గర కళాబృందం డప్పులతో మారుమోగింది. ఈ సందర్భంగా డప్పు స్వామి మాట్లాడుతూ 58 మాదిగ ఉప కులాల ప్రయోజనం కోసం వర్గీక రణ సాధించేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఆయన పోరాట కృషి ఫలించే గడియలు దగ్గరపడ్డాయ న్నారు. సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ అమలు చేయాలని ఆదేశించిందని ఆయన గుర్తు చేశారు. అన్ని జిల్లాలలో రథయాత్రలు కొనసాగుతున్నాయని ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పుల మోత మోగించి సత్తా చాటుతామన్నారు. మాదిగ లను చైతన్యం చేసేందుకు చేపట్టిన రథ యాత్రకు ప్రజలు బ్రమరతం పడుతు న్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, దళిత నాయకులు పెద్దింటి వెంకటేష్, మన్యం, మొగులన్న, మధు పాల్గొన్నారు.

పశు గణన సర్వే

బిజినేపల్లి : మండలంలోని మంగనూరు గ్రామంలో పశుగణనసర్వే నిర్వహించారు. ఇది నవం బర్ 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు చేస్తామని స్థానిక పశువైద్యరాలు డాక్టర్ జి. జీవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది ప్రతి ఐదు సంవ త్సరాలకు ఒకసారి చేస్తామని, అదేవిధంగా ఈ సర్వేలోని భాగంగా గ్రామంలో ఉన్నటువంటి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు ఎన్ని ఉన్నాయని పూర్తి సమాచారాన్ని తెలుసుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేటట్టు ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సర్వే సూపర్వైజర్‌గా శుక్రవారం మంగనూరు గ్రామాన్ని దర్శించారు. గ్రామంలో ఉన్నటువంటి రైతులు అందరూ ఈ సర్వేకు సహకరిం చాలని డాక్టర్ జీవిత కోరారు.

అమ్మునాయక్ నాయక్‌కు మంత్రి నివాళి

పెద్దకొత్తపల్లి : మండలలోని మారేడు మాన్‌దిన్నె గ్రామ మాజీ ఎంపీటీసీ పి.అమ్మునాయక్ వారి స్వంత వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. విషయం తెలిసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మారేడ్ మాన్ దీన్నే గ్రామానికి చేరుకొని మృతుని పార్థీక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుని మరణం కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. .కుటుంబాన్ని ప్రభుత్వపరంగా సహాయసహకారాలు అందిస్తామని భరోసా కల్పించి ఓదార్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల చంద్రయ్య, నాయినపల్లి మైసమ్మ చైర్మన్ బి.శ్రీనివాస్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్, వెంకటస్వామి, బీరం సుదర్శన్ రెడ్డి, గోపాల్ రావు, కొత్త యాపట్ల మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య, సురేష్ గౌడ్, దస్తగిరి పాల్గొని నివాళులు అర్పించారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి



ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డ్రైవర్లకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం అందరికీ సురక్షితమని ఆర్టీసీ బస్సు డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ తరపున డిపో మేనేజర్ వేణుగోపాల్ ఇతర సిబ్బంది శుక్రవారం ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలిశారు. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడనని, సురక్షితమైన డ్రైవింగ్ చేస్తానని, మద్యం సేవించి బస్సును నడపనని, రోడ్డు భద్రతలో తనవంతు పాత్ర పోషిస్తానని ప్రత్యేకంగా తయారు చేయించిన బ్యానర్ పై ఎమ్మెల్యే సంతకం చేసి డ్రైవర్లకు సంఘీభావం ప్రకటించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి





76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు తో కలిసి స్థలాన్ని పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

• జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ - వనపర్తి





ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, వాటిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయిలో రోడ్డు భద్రతపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో వీపనగండ్ల విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలవగా, మదనాపురం, కొత్తకోట మండలాల బృందాలు తర్వాతి స్థానాలలో నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒకరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, తప్పనిసరిగా నియమాలను పాటించాలని కూడా తెలిపారు. బైక్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలలో హాజరై అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచిన వారిని అదనపు కలెక్టర్ అభినందించారు. గెలుపొందిన టీమ్‌లకు త్వరలోనే బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి

• సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని



నవతెలంగాణ - ఆత్మకూరు

సమాజంలో బాలికల సమగ్ర అభివృద్ధి తోనే దేశ పురోభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ కోర్టు న్యాయ మూర్తి వి.రజని అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమరచింత పట్టణం లోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలురతోపాటు బాలికలను సమానంగా చూస్తూ అవకాశాలు కల్పిస్తే బాలికలు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని వివరించారు. బాలికలు అన్ని రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయూత నివ్వాలని సూచించారు. బాలికలకు అవసరమయ్యే వసతులను, వనరులను కల్పిస్తే అవకాశాలను అందిపుచ్చుకొని సమాజ శ్రేయస్సులో భాగస్వాములు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. బాలికల కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను తీసుకొస్తున్నాయని, సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుపరుస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా నందిని అనే విద్యార్థి చికాగోలో వివేకానందుడు ఇచ్చిన ప్రసంగాన్ని భరతమాతగా ఏకపాత్రాభినయం చేసి ఆకట్టుకున్నారు. కళాకారుడు రాజశేఖర్ బాలికలు, మహిళలపై పాడిన పాటలు అమితంగా ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ఆమె బహుమతుల అందజేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆమె క్రీడా పోటీలను ప్రారంభించారు. భవిత కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సదస్సులో సఖి లీగల్ కౌన్సిల్ డి.కృష్ణయ్య మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రాలు వేదికలుగా నిలిచాయని సఖి కేంద్రం మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో మండల విద్యాధికారి భాస్కరరావు,ప్రధానోపాధ్యాయులు కళావతమ్మ, కరుణాకర్, పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, రాజేంద్ర కుమార్, కలం పాష, భవిత నిర్వాకురాలు స్వప్న, ఉపాధ్యాయులు లోక్ అదాలత్ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరస్థుడు వర్త్యవత్ రమేష్ నాయక్ పట్టివేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని తాండాలు ఇతర చుట్టుపక్కల గ్రామాలలోని అమాయక యువకులకు డబ్బు ఆశ చూపి సైబర్ నేరాల వైపు మళ్ళించి వారి భవిష్యత్తును ఆగం చేసిన సైబర్ నేరాల ప్రధాన సూత్రధారుడు వార్త్యవత్ రమేష్ నాయక్‌ను శుక్రవారం పట్టుకోవడం జరిగిందని సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం వనపర్తి, సీఐ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి రెండు రాష్ట్రాలకు సంబంధించిన అమాయక ప్రజలను ఇండియా బుల్స్, ధని, ముద్రలోన్ల పేరు మీద లోన్ ఇస్తామని చెప్పి వారి నుంచి ముందస్తుగా ఇన్సూరెన్స్ తదితర వాటి నుంచి డబ్బులు చెల్లించవలసి ఉంటుందని అమాయకుల నుంచి గూగుల్ పే ద్వారా డబ్బులను ముందస్తుగా వేయించుకుంటారని, దీనికి ముఖ్య సూత్రధారి రమేష్ నాయక్, అలియాస్ లడ్డు రమేష్, పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామం సేవాలాల్ తండాకు చెందిన ఇతను వివిధ గ్రామాలకు చెందిన అనేకమంది యువకులను సైబర్ నేరాలు చేసేందుకు ఢిల్లీ, కోల్‌కత్తా, పాట్నాలకు పిలిపించి వారికి శిక్షణ ఇచ్చి వారి నుంచి లావాదేవీలు జరిపించేవాడని, ఈ విధంగా అతను సంపాదించినది కోటి రూపాయలకు పైగా ఉందని వారు తెలిపారు. ఈ డబ్బును ఇంటికి, ప్లాట్లకు, కారుకు, జల్సాలకు వాడారని తెలిపారు.ఈ సందర్భంగా కారు, మొబైల్, స్థిరాస్తి పత్రాలు జప్తు చేసి కోర్టుకు సమర్పించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కేసును చేదించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్సై రవిప్రకాష్, వీపనగండ్ల ఎస్సై రాణి, జిల్లా పోలీస్ సిబ్బంది, సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ జి. నాగేష్, కానిస్టేబుల్ నర్సన్‌గౌడ్, వనపర్తి సీఐఎం కృష్ణయ్య సహకరించిన విజయ్‌ని అభినందించారు.

ఆర్భాటపు ప్రచారాలే తప్ప.. పథకాల అమలు ఏది

• పెబ్బేరు గ్రామసభలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి



నవతెలంగాణ - పెబ్బేరు

హంగు ఆర్భాటాలే తప్ప ప్రభుత్వ పథకాల అమలు ఏదని పెబ్బేరు మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం పెబ్బేరు పురపాలక పరిధిలోని 7, 8 వార్డులలో జరిగిన గ్రామసభలో ఆమెతో పాటు వైస్ చైర్మన్ కర్రస్వామి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని తాము ప్రశ్నిస్తుంటే గత పది సంవత్సరాల పరిపాలనలో మీరు ఏమి అభివృద్ధి చేశారని ఎదురుదాడి చేయడం సరైనది కాదన్నారు. గత ప్రభుత్వాలయంలో పెబ్బేరు మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి కళ్ళముందే ఉందని ఆమె వివరించారు. గత ప్రభుత్వాన్ని నిర్మించడం మాని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని దాన్ని ప్రజల తరపున ప్రశ్నిస్తున్నామన్నారు.

- 10ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేకపోయారు..

గత బీఆర్ఎస్ పాలన 10ఏండ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని ఇప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారా అని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు. అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రైతు కూలీలకు ఆర్థిక సహకారం ఈనెల 26 తర్వాత అందించనుందన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి నిజాయితీగా ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తున్నారని ప్రజలందరికీ ప్రజాపాలనలో న్యాయం జరుగుతుందని వారన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు గోపి బాబు, ఎల్లారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి. ముస్తాక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివ సాయి, జాంగిర్, సునీత, రాములు, వార్డు అధికారులు, బీజేపీ నాయకులు రంగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో కల్వరాళ్ల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - వీపనగండ్ల



జిల్లా కేంద్రంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అనే అంశంపై జిల్లాస్థాయి క్విజ్ పోటీలను నిర్వహించారు.

ఈ పోటీలలో కల్వరాల జడ్పీహెచ్ ఎస్ విద్యార్థులు అభినవ్, సాయి కృష్ణ, కార్తీక్ రెడ్డి, మోహన్, లోకేష్ విద్యార్థులు పాల్గొని జిల్లాస్థాయి ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరచడం జరిగింది.

ప్రతిభ కనబడచిన విద్యార్థులను జిల్లా మానిటరింగ్ అధికారి యుగంధర్, శేఖర్, మహా నంది, ప్రధాన ఉపాధ్యాయులు రాజావర్ధన చారి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గుప్తా, బక్కన్న, నిరంజన్, విద్యార్థులను అభినందించారు.

వేరుశనగకు క్వింటాలుకు రూ.10వేలు ఇవ్వాలి

• రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వేరు శనగకు క్వింటాలుకు రూ.10 వేలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరచారి డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు శుక్రవారం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 5నెలల పాటు రాత్రి పగలనక కష్టపడి పండించిన వేరుశనగకు గిట్టుబాటు ధర లేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. చాలా మంది రైతులు పంట కొరకు ప్రైవేట్ వడ్డీకి తెచ్చుకొని పండించారని తీర పంట చేతికొచ్చి మార్కెట్‌లోకి తీసుకొస్తే రైతులకు రూ.6వేల నుంచి రూ.7వేలకు మాత్రమే తీసుకుంటున్నారని, దీంతో పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారన్నారు. అదేవిధంగా 15 రోజుల క్రితం అమ్మి నటువంటి వడ్లకు నేటి వరకు బోనస్ ఇవ్వలేదని 12వేల మంది రైతులకు ఇచ్చే బోనస్ రూ.39 కోట్లు తక్షణమే విడుదల చేసి రైతుల అకౌంట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ప్రభుత్వం స్పందించి వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో రైతులు పెద్ద ఎత్తున సమీకరించి నిరసనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు నారాయణ, శ్రీనివాసులు, వెంకటయ్య, కురుమూర్తి, మన్యం, రాములు ఉన్నారు.

నియమాలు పాటించి ప్రమాదాలను నివారిద్దాం

• వాహనదారులకు అవగాహన కల్పించిన విలియం

నవతెలంగాణ - మదనాపురం



రోడ్డు నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని హెడ్ కానిస్టేబుల్ విలియం అన్నారు. మండల కేంద్రంలోని వనపర్తి రోడ్ రైల్వే గేట్ సమీపంలో శుక్రవారం వాహనదారులకు పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. రోడ్డు నియమాలు పాటించకపోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని, వాటిని నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించాలని, సీటు బెల్ట్ వాడాలని సూచించారు. వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపు తొలగించిన వారిపై ఫిర్యాదు

నవతెలంగాణ - వీపనగండ్ల

చిన్నంబాయి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో చేతి పంపును వారం రోజుల కిందట తొలగించారు. తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తిరిగి చేతిపంపులు పునర్నిర్మించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికి, ఎంపీడీవో రమణారావుకు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. 5 వార్డులో మిషన్ భగీరథ తాగునీటి సమస్య ఉందని వేసవికాలంలో తాగునీటి సమస్య ఏర్పడినప్పుడు చేతి పంపు ద్వారా ప్రజలు నీటిని వినియోగించుకునే వారని ప్రస్తుతం చేతి పంపులు తొలగించడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. తక్షణమే గ్రామ మండల స్థాయి అధికారులు తొలగించిన చేతిపంపును ఏర్పాటు చేయాలని, లేకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని నాలుగో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా 17వ జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నరసిం హ హాజరై మాట్లాడారు. అనంతరం చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయి లీల అంగన్వాడీ టీచర్లు సుగుణ భాయ్, మహేశ్వరి, ఎల్లమ్మ, వర్కర్లు నిరంజనమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పురపాలక వీడ్కోలు ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం కాలపరిమితి ముగిస్తుండడంతో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ వేడుకలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్లు, సిబ్బంది, అధికారులు తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వైస్ చైర్మన్ గోపి మాట్లాడుతూ ప్రజల సమస్యల కొరకు నిరంతరం పోరాటం చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధిగా తమ వంతు బాధ్యతలు నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాను వచ్చినప్పటి 2022 నుంచి సిబ్బందికి సంబంధించిన పీఎఫ్‌ను కట్టడం జరిగిందని, ఇటు మున్సిపాలిటీలు బడ్జెట్ లేకపోవడంతో పూర్తిగా న్యాయం చేయలేక పోయారని అభిప్రాయపడ్డారు.ఇదివరకు నిర్వహించిన మున్సిపాలిటీల్లో ఉత్తమ అవార్డులు వచ్చిన వాటిలో విధులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ మాట్లాడుతూ అవకాశం లభించినందున చైర్మెన్‌గా ఎన్నుకోవడం జరిగిందని, మాకు ఇతరులను ద్వేషించడం, కుట్రలు కుతంత్రాలు తెలియవని పేర్కొన్నారు.అనంతరం పాలకవర్గాన్ని మున్సిపల్ అధికారులు సన్మానించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -తెలకపల్లి

జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ఉపన్యాస మరియు వ్యాస రచన పోటీలలో మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయానికి చెందిన 8వ తరగతి విద్యార్థి ఎస్ వరప్రసాద్ ఉపన్యాస పోటీలలో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని , అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎం.శ్రీవాణి వ్యాసరచన పోటీలలో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందడంపై శాంతినికేతన్ విద్యాలయం ప్రిన్సిపాల్ దీపా సెబాస్టియన్, పాఠశాల నిర్వాహకులు సురేందర్ రావు, ఇంద్ర కుమార్, ఉపాధ్యాయ బృందం గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి లెటర్ అందుచేత

బిజినేపల్లి : మండలంలోని గుడ్ల నర్వ గ్రామానికి చెందిన కుమ్మరి తిరుపతమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఉండగా స్థానిక నాయకుడు మాజీ ఎంపిటిసి గూడ గూడకాశన్నకు సమాచారం ఇవ్వగా మెరుగైన వైద్యం చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా వారి ఆర్థిక పరిస్థితులు బాగాలేక వైద్యం చేసుకోవడానికి ఇబ్బందిగా ఉండటం వల్ల స్థానిక ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తెలుపగా తక్షణమే రూ.2లక్షల 50వేల ఎల్ఓసి లెటర్‌ను బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గూడకాశన్న పద్మ శివుడు నాగరాజు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com



మైలారంపై మైనింగ్ తవ్వకాలను ఆపాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని మైలారం గ్రామ సమీపాన ఉన్న గుట్టపై చేపడుతున్న మైనింగ్ పనులు వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మైలారం గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే తప్పుడు ధృవీకరణ పత్రాలు పెట్టి అనుమతులు తీసుకొని మైనింగ్ తవ్వకాలు చేపట్టడం సరైనది కాదన్నారు. గ్రామ ప్రజలంతా వ్యతిరేకిస్తూ ఉద్యమ కార్యచరణ చేస్తే పోలీసుల సహకారం మైనింగ్ తవ్వకాలు చేపట్టడం సరైనది కాదని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజా అభిప్రాయ సేకరణ చేయకుండానే గ్రామ ప్రజల తీర్మానం లేకుండానే అనుమతులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మైలారం గ్రామానికి ఆనుకొని ప్రాంతం ఉందని అడవిలో ఆవులను, మేకలను మేపడానికి తీసుకెళ్తే కేసులు పెట్టి ఫారెస్ట్ అధికారులు వేధిస్తున్నారన్నారు. ఈ గుట్టలోనే మా పశువులు, మేకలు మేపుకొని జీవనంగా గడుపుతున్నామని గుట్టనే జీవన ఆధారమని ప్రజలు అంటున్నారని గుర్తు చేశారు. గ్రామ ప్రజల అనుమతి లేకుండా మైనింగ్ తవ్వకాలు వెంటనే ఆపాలని, ప్రజా అభిప్రాయ సేకరణ మేరకే అనుమతులతో మైనింగ్ తవ్వకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో ఆందోళన పోరాటలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యా నాయక్, మండల కార్యదర్శి శంకర్ నాయక్, సత్యం గౌడ్, రమేష్ గౌడ్, బాల్నారి , నవనీత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు పోస్టర్‌ను సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పీ.నరసింహ ఆవిష్కరించారు. శనివారం నుంచి 28 వరకు పీఎస్ఆర్ గ్రౌండ్, సంగారెడ్డి జిల్లాలో నిర్వహించే నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 25న ప్రారంభమయ్యే మహాసభలకు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో కాకం లక్ష్మయ్య, వి.లక్ష్మయ్య, డి.శివయ్య,ఆనంద్ ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

తెలంగాణ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్‌డబ్ల్యూఎఫ్-సీఐటీయూ), పిలుపు మేరకు కొల్లాపూర్ బస్ డిపో వద్ద బ్యాడ్జీలు ధరించి విధులు బహిష్కరించి నిరసన చేశారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ బస్సుల పథకాలలో సవరణలు చేయాలని, ఆర్టీసీలే నేరుగా విద్యుత్ బస్సులు కొని నడిపే విధానంలో సవరణ చేసి నిధులు సమకూర్చాలని, కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీ, ఇన్‌సెంటివ్‌లు ఆర్టీసీలకు ఇవ్వాలని, ప్రజల అవసరాల మేరకు బస్సులు పెంచాలని, హరితహారం, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద నిధులు ఇవ్వాలని, మోటార్ వెహికల్ యాక్ట్-2019లో సవరణలు చేయాలని, డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి మధుసూదన్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ ఆటల పోటీలు

నవతెలంగాణ-బల్మూరు



ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలలో క్రీడా పోటీలను నిర్వహించారు. మండల పరిధిలోని చెంచుగూడెం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం తిరుపతయ్య, శంకర్ తెలిపారు. అలాగే మండలంలోని కొండనాగుల తుమ్మనిపేట గోదాల్ బల్మూరు ఉన్నత పాఠశాలలతో పాటు ఆయా పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. గెలుపొందిన వారికి గణ తంత్ర దినోత్సవం రోజు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేయునట్లు తెలిపారు.

పాలెంలో క్షయ వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-బిజినేపల్లి



టీబీ ముక్తభారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద క్షయ వ్యాధి రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ టీబీ అనేది చాలా భయంకరమైన వ్యాధి అని ఇది ఒకరి నుంచి ఒకరికి తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఒకరికి తొమ్మినప్పుడు, దగ్గినప్పుడు వస్తుందని తెలిపారు. టీబీ వ్యాధి అనేది శరీరంలో ఊపిరితులలోనే కాకుండా వెంట్రుకలు, గోర్లు తప్ప అన్ని భాగాలకు వస్తుందని తెలిపారు. టీబీ ఉన్న వ్యక్తులతో చేయి కలపడం వల్ల రాదని, అలాగే దీనికి స్త్రీ, పురుష లింగ భేదం, లేకుండా అన్ని వయస్సుల వారికి ధనిక బీద అని వ్యత్యాసం లేకుండా అందరికీ సోకుతుందని తెలిపారు. కేవలం దగ్గు ఉన్నంత మాత్రాన అది టీబీ కాదు, కానీ టీబీ లక్షణాలలో ఇది ప్రధానమైనదని తెలిపారు.

కుంభమేళాకు వెళ్లిన ముస్లిం యువకుడు

నవతెలంగాణ - తిమ్మాజిపేట




ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజులో జరుగుతున్న మహా కుంభమేళాకు మండలానికి చెందిన ముస్లిం యువకుడు వెళ్లి పుణ్యా స్నానం ఆచరించారు. మండలంలోని గొరిట గ్రామానికి చెందిన సిరాజ్ అనే ముస్లిం యువకుడు జడ్చర్లకు చెందిన తన మిత్రులతో కలిసి మహా కుంభమేళాకు వెళ్లి పుణ్య స్నానం చేసినట్లు తెలిపారు.

హుండీ లెక్కింపు



బిజినేపల్లి : మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నాటికి శ్రీవేంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు నాగర్‌కర్నూల్ జిల్లా దేవాదాయ శాఖ పర్యవేక్షకులు వేంకటేశ్వరి పర్యవేక్షణలో 2024 సెప్టెంబర్ 4 నుంచి ఈ సంవత్సరం 24 జనవరి గురువారం వరకు భక్తులు మాజీ కమిటీ సభ్యులు స్వామివారి హుండీలు లెక్కించగా రూ.2,95,970 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.రంగరావు తెలిపారు. అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల, స్వామి వారికి నివేదిం చిన తీర్థ ప్రసాదాల వితరణ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు కురవి రామానుజాచార్యులు, జయంత్, శుక్లా, అరవింద్, చక్రపాణి, మాజీ ధర్మకర్తలు కమిటీ సభ్యులు గాడి సురేందర్, సొప్పరీ బాలస్వామి, మాజీ ప్రాదేశిక సభ్యులు జగన్ మోహన్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం



పెంట్లవెల్లి : ఏంగంపల్లి తండా నుంచి పెంట్ల వెల్లి గ్రామానికి బైక్‌పై 12 లీటర్ల నాటు సారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి, వారి వద్ద నుంచి 12లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని స్కూటీ, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు.అనంతరం మండల తహసీల్దార్ ముందు ఇద్దరూ వ్యక్తులను బైండోవర్ చేశారు. అలాగే తండాలలో అవగాహన సదస్సు పెట్టి నాటు సారాయి తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మినా, బైండోవర్ చేసి ఒక లక్ష రూపాయల జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తారని అధికారులు తెలిపారు. అలాగే నాటుసారా, బెల్లం రవాణా, అమ్మకాల సమాచారం అధికారులకు ఇవ్వాలని తెలిపారు.కార్యక్రమంలో కొల్లాపూర్ సీఐ బి.నాగిరెడ్డి, గద్వాల్ డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ సీఐ సైది రెడ్డి, ఎస్ఐ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కొల్లాపూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల యందు ఆర్టీవో మహేష్ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రమాణాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాలను ఎలా నివారించాలనే అంశాలను ట్రాఫిక్ రూల్స్ పాటిద్దామని, రోడ్డు ప్రమాదాల నివారిద్దామని, రహదారి ప్రమాదాలను నివారించడం ఎలా, ఆటోలో యజమానుల డ్రైవర్లకు, మ్యాక్సీ కావ్య యజమానుల డ్రైవర్లకు, స్కూల్ బస్సు యజమానుల డ్రైవర్లకు, పలు సూచనలు చేశారు. అదేవిధంగా హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ విధిగా ధరించండని డ్రైవింగ్ లో సెల్ ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదమని, 18 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే వెహికల్స్ నడపాలని మొదలగు విషయాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం ఉమా శంకర్ గౌడ్, పాఠశాల హెచ్ఎం శోభారాణి, ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, కృష్ణ, నరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పౌరునికి..

సంక్షేమ పథకాలు చేరవేయడం ప్రభుత్వ లక్ష్యం

• కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కల్వకుర్తి



అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మండలంలోని వేపూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు జనవరి 26న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించడానికి దోహదపడతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ ఇబ్రహీం, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

అచ్చంపేట : మండల పరిధినిలో బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బొమ్మనపల్లి స్పెషల్ ఆఫీసర్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హేమలత హాజరయ్యారు.సమావేశంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పంచాయతీ రాజ్ ఏఈ రమేష్, ఏఈఓలు అనుష, పరమేష్, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ 5వ వార్డులో శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. ఈ వార్డు సభలో కొల్లాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మహిమూదా బేగం ఖాదర్ పాషా ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల పథకాలకు అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య ప్రత్యేక అధికారి యాదగిరి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలున్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామసభను గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగ శేషయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ అధికారి ఏవో శిరీష, ఏఈఓ ముజీబ్, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు, వార్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ ఆచారి, డబ్బా ఎల్లయ్య, సీనియర్ గవెంకటస్వామి, గడ్డం నరహరి, గడ్డం యాదగిరి, బేడ బుడగ జంగాల మండల అధ్యక్షుడు సుభాష్, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మండల ప్రత్యేక అధికారి ఖాజా నజీమ్ అలీ పాల్గొని మాట్లాడారు. అలాగే మండల పరిధిలోని పెద్దాపూర్, చెరుకూరు, కంటోన్‌పల్లి, మహాత్మా గాంధీ తండా, సిలోనిభావి తండా, శంకర్ కొండ తండాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్తిక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శంకర్, సూపరింటెంట్ రేవంత్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, సురేందర్ గౌడ్, కుమార్ నాయక్, నారాయణ నాయక్, రాజశేఖర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





ఉప్పునుంతల : మండలం పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రజాపాలన గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా ముందుగా ఇందిరమ్మ ఇండ్లు లిస్టును అధికారులు చదవగా అందులో పూర్తిగా సంక్షేమ పథకాలకు అర్హులుగా ఉన్న కుటుంబాల పేర్లు రాలేదని గ్రామసభ ప్రారంభంలోనే గ్రామస్తులు అధికారులతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. సర్వే సరిగ్గా చేయలేదని గ్రామస్తులు ఆరోపించారు. తర్వాత రైతు భరోసా వచ్చే లిస్టును పేర్లను కూడా అధికారులు చదివి వినిపించారు. ఈ లిస్టులో ఏమైనా అనుమానాలుంటే మరో రెండు రోజుల్లో గ్రామ కార్యదర్శికి రాసివ్వాలని గ్రామస్తులకు వారు సూచించారు. దరఖాస్తు చేసుకున్నా పేర్లు రాని లబ్ధిదారులు మరల దరఖాస్తు చేసుకోవచ్చని మండల ఎంపీఓ నారాయణ అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలున్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందజేయాలనే ఉద్దేశంతో ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించాలని గ్రామసభలు ఏర్పాటు చేశారు. రైతు భరోసా, ఆత్మీయ సమ్మేళన భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేద కుటుంబాల లబ్ధిదారులకి ఇవ్వాలని ఆదేశాలు ఉంటే వంగూరు మండల పరిధిలో మాత్రం అధికారుల నిర్లక్ష్యమా.. పాలక మండలి బడా నాయకుల నిర్లక్ష్యమా తెలియదు కానీ, అర్హులు కానీ, ఎక్కువ భూమి ఉన్నవారికి, సంపన్న వర్గాల వారికి ఈ పథకాలను పట్టం కడితే ఎట్లా అని అర్హులైన కొంతమంది గ్రామ సభలో ప్రశ్నించి అల్లర్లు సృష్టించి రచ్చ రచ్చ చేస్తున్న వైనం మండలంలోని సర్వారెడ్డిపల్లిలో లబ్ధిదారులు గొడవకు దిగుతున్నారు. మండల అధికారులు మాత్రం ఏదో ఒకటి సాకు చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని దీనిపై దృష్టి పెట్టి సరి చేయాలని పలువురు కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు, ఎంపీడీవో విజయభాస్కర్, స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, ఎమ్మార్వో సుధారాణి, ఏఈఓ ఆంజనేయులు, గ్రామ సెక్రెటరీ శ్రీలత, ఏపీవో శివశంకర్ తదితరులున్నారు.









పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి

• ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 జిల్లా ప్రధాన కార్యదర్శి లాలయ్య

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారి పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని 327 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలయ్య హెచ్చరించారు. కల్వకుర్తి పట్టణంలోని విద్యుత్ ఈఆర్వో కార్యాలయ అధికారి భాస్కర్ రెడ్డిని కొంతమంది 1104 యూనియన్ నాయకులు కించపరిచే విధంగా మాట్లాడుతూ ఆయనను దుర్భాషలాడారని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆయనకు సంఘీభావంగా ఈఆర్వో కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా విధులకు హాజరు కాకుండా వేతనం ఇవ్వమంటే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు అయ్యారని ఆ తప్పును కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఎవరు చూస్తూ ఊరుకోరని అన్నారు. అధికారిని అసభ్య



పదజాలంతో దూషించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే శాఖలో పని చస్తూ తోటి అధికారిపై చిందులేసిన యూనియన్ నాయకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. అలాంటి వారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నిరంజన్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా నాయకులు శ్రీనివాసరాజు, వేణుగోపాల్, చంద్రశేఖర్, శ్రీధర్ ఆచారి, కొమ్ము కృష్ణ, వరప్రసాద్, శ్రీనివాసులు, కేశవులు, శివ, యాకూబ్ బాబా, జాంగిర్ తదితరులున్నారు.

సరైన ఆహారంతో మంచి ఆరోగ్యం

• జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్



నవతెలంగాణ-తెలకపల్లి

సరైన ఆహార నియమాలతో సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని తద్వారా జీవన ప్రమాణ స్థాయి పెరిగి మౌలిక విలువలు పెంపొందుతాయని ఆరోగ్య భారతీ సంస్థ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీఎల్ఆర్ విద్యాసంస్థలోని ఆర్జీ రెడ్డి జూనియర్ కళాశాల, గోవర్ధన్ రెడ్డికి డిగ్రీ కళాశాలల విద్యార్థులకు సేవా భారతి అనుబంధ విభాగం ఆరోగ్య భారతి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఆహార నియమాలు పాటిస్తూ యోగ, ప్రాణయామం, సూర్య నమస్కారాలు వంటి వ్యాయామాల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు యోగాసనాలు వాటి ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య భారతీ సంస్థ నిర్వాహకులు డాక్టర్ అన్వేష్ కన్నా, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రకాష్ రెడ్డి, యోగా శిక్షక్, సేవా భారతి కార్యకర్తలు సంగిశెట్టి చంద్రశేఖర్, ఎర్ర గిన్నెల రవికుమార్, వెంకటాచారి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

లట్టుపల్లికి ఆర్టీసీ బస్సు



నవతెలంగాణ-బిజినేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలలో భాగంగా గురువారం లట్టుపల్లిలో గ్రామసభలో నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచడం పట్ల లట్టుపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గత కొనేళ్ల నుంచి ఆర్టీసీ బస్సు లట్టుపల్లికి రావడంలేదని, గ్రామస్తులు గిరిజనవాసులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండల నాయకులు ముడవత్ గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం లట్టుపల్లికి బస్సు రావడంతో గ్రామస్తులు, గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో సౌకర్యం ఉన్నట్లు హామీని నెరవేర్చిన ఎంపీ, ఎమ్మెల్యేకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రాములు, మాజీ ఎంపీటీసీ చంద్రన్నగౌడ్, పాండు, రామచందర్, తిరుపతిరెడ్డి, మన్యం రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, వెంకట్‌స్వామి, శ్రీనివాసులు యాదవ్, శ్రీను, మాజీ సర్పంచ్ ఎం.సాలెమ్మ ఎం.కృష్ణ, మాన్య రాజు, రాజునాయక్, తదితరులున్నారు.

గంధోత్సవంలో సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలోని సైదులు దేవుని దర్గా గందోత్సవంలో శుక్రవారం టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సైదులు దర్గా గంధోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ముమ్ముందు ఇలాంటి ఉత్సవాలు ఇంకా గణంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్తులు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి సైదులు దేవుని దర్గా వద్దకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ.2.50లక్షలతో రేకుల షెడ్ నిర్మాణం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కల్వకుర్తిలో అగ్ని ప్రమాదం భారీగా ఆస్తి నష్టం



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో భారీగా ఆస్తి నష్టం జరిగింది. గాంధీనగర్ కాలనీలో నేషనల్ టాకీస్ వెనుక భాగంలో ఉన్న వన్ గ్రామ్ గోల్డ్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంబంధించి దుకాణంలో ఉన్న వస్తువులని అగ్నికి హాహుతి అయ్యాయి. ఈ అగ్ని ప్రమాదం వల్ల తీవ్ర నష్టం వాటిలినట్లు బాధితులు వాపోయాడు. అగ్నిపమా మంటలు ఎగిసిపడడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆపదలో ఉన్న వారికి అభయాంజనేయుడు

• నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఊరుకొండ

ఆపదలో ఉన్న వారికి అభయ ప్రదాతగా.. కొలిచే వారికి కోరికలు తీర్చే అభయాంజనేయుడిగా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామ శివారులో కొలువుదీరిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు నేటినుంచి ప్రారంభం కానున్నాయి. ప్రతి మంగళ, శనివారాలు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి భక్తి శ్రద్ధలతో అభిషేకాలు, పూజలు, అర్చనలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు పూజా కార్యక్రమాలతో కోరిన కోరికలు తీర్చే మహిమాన్వితునిగా పేరుగాంచిన స్వామివారికి నేటి శనివారం నుంచి ఫిబ్రవరి 1 వరకు బ్రహ్మోత్సవాలు(జాతర) అంగరంగ వైభవంగా కొనసాగుతాయి.

దేవాలయ చరిత్ర..

నిజాం నవాబు వద్ద పనిచేస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన వాస్తు శిల్ప కళాకారులైన బ్రహ్మ రాయలు, భోజ రాయలు, సింగరాయలు అను ఈ ముగ్గురు అన్నదమ్ములు అనేక భవనాలను నిర్మించారు. అందుకు నిజాం నవాబు ఊరుకొండ పేట ఉత్తరాన ముగ్గురు అన్నదమ్ములకు 1500 ఎకరాల భూమి బహుమతిగా ఇచ్చారు.అట్టి భూమిని వారు ఒక్కొక్కరు 500 ఎకరాల చొప్పున పంచుకొని తమ పేర్ల మీదుగా గ్రామాలు నిర్మించుకున్నట్లు స్థల పురాణం చెబుతోంది. వాస్తు శాస్త్ర నిపుణుడైన పెద్దవాడు పశ్చిమ దిశలో బ్రహ్మ రాయపల్లి, మధ్యముడు భోజరాయపల్లి, చిన్నవాడు తూర్పున సింగరాయపల్లిగా గ్రామాలు నిర్మించుకున్నారు. కాలక్రమమైన భోజరాయపల్లి తగుల పడిపోగా.. ఆ ఊరికి ఉత్తరాన గట్టుపక్క పక్షమాన ఇప్పచెట్ల మధ్య భోజరాయాలు గట్టు ఇప్పలపల్లిని నిర్మించగా, పాత ఊరు ప్రాంతాన



అమ్మపల్లిగా వెలసింది. నేడు అది కనుమరుగు కాగా అక్కడ ఆంజనేయ స్వామి దేవాలయం మాత్రమే గుర్తుగా మిగిలింది. దాని పక్కనే అమ్మపల్లి తండా వెలసింది. బ్రహ్మ రాయపల్లి కాలక్రమంలో నేడు బొమ్మరాజుపల్లిగా పిలువబడుతుంది. నాటి సింగరాయపల్లి నేడు వీరన్నపల్లిగా పిలుస్తున్నారు. గట్టు ఇప్పలపల్లి గ్రామస్తులు గ్రామంలో పంచలింగాలు ఏర్పాటు చేశారు. భోజరాయలు ఆంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించి విగ్రహాన్ని ఉరుకొండ పేట హనుమాన్ గట్టుకు పశ్చిమాన పిల్లిగుండ్ల వైపు ఒక పెద్ద విగ్రహం మలచి, తలేరు కట్టిన బండి పైన గట్టు ఇప్పలపల్లికి తరలిస్తుండగా నేడు ఊరుకొండ పేట పబ్బతి అంజనేయ స్వామి దేవాలయం ఉన్న చోటికి రాగానే బండి ఇరుసు విరిగిపోవడంతో కొత్త బండిని పూజించి దానిపై విగ్రహాన్ని పెట్టి ఎంత ప్రయత్నించినా బండి కదలలేదు. ఆ రాత్రి ఊరుకొండ పేట బ్రాహ్మణుడికి ఆంజనేయస్వామి కలలోకి వచ్చి తాను ఇక్కడే నిలుస్తానని చెప్పడంతో బ్రాహ్మణుడు ఊరుకుండ పేట గ్రామస్తులకు తెలుపగా వారు శిలను అక్కడే ప్రతిష్టించి దేవాలయాన్ని నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుంది. నాటి నుంచి ప్రతి ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పెద్దలు చెబుతున్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం..

అభయాంజనేయుడికి శనివారం ఉదయం గ్రామంలో



ని అర్చకులు సిరివెళ్లి దత్తాత్రేయ శర్మ, శ్రీనివాస్ శర్మ, ఇంటి నుండి స్వామివారి మూలవిరాట్ (ప్రతి)ను గ్రామస్తులతో కలిసి గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో భజన పాటలతో దేవాలయానికి తీసుకోరావడంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. స్వామివారికి అభిషేక పూజలు చేసి ద్వజారోహణం నిర్వహించి, శకటోత్సవం (బండ్ల త్రిప్పు) నిర్వహిస్తారు. ఆంజనేయ స్వామికి ప్రతి ఏటా పుష్య మాసం ఏకాదశి చివరి శనివారం బ్రహ్మోత్సవాలు ప్రారంభిస్తారు. శకటోత్సవం రోజు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులంతా తమ ఎడ్లబండ్లను ముస్తాబు చేసుకొని వాటి మీద వచ్చి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. 28న మంగళవారం ఉదయం 5గంటలకు స్వామి వారి రథోత్సవం నిర్వహిస్తారు. రథోత్సవంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు తేరును ఇరువైపులా లాగుతారు. బ్రహ్మోత్సవాలు 8రోజుల పాటు నిర్వహిస్తారు. చివరి రోజు ఫిబ్రవరి 1న స్వామి వారిని చక్రస్నానం(చక్రతీర్థం) నిర్వహించి అభిషేక పూజలు చేసి అనంతరం సాయంత్రం తిరిగి స్వామి వారి మూలవిరాట్‌ను పల్లకిలో ఊరేగిస్తూ గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పురవీధుల గుండా ఊరేగింపుగా అర్చకులు ఇంటికి తీసుకెళ్లడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.దేవాలయ ప్రాంగణంలో శివాలయమూ ఉంది. అక్కడ నలభై అడుగుల ఎత్తుతో నిర్మించిన శంకరుడి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అదే విధంగా ఆలయానికి అనుకోని సింధూర లేపనం గల సిద్ధి వినాయకుని ఆలయం కూడా ప్రత్యేకంగా భక్తులకు దర్శనమిస్తుంది. ఈ ఆలయానికి ఏటా కోటి రూపాయల దాకా ఆదాయం వస్తుంది. ప్రతి శనివారం వచ్చే భక్తులకు అన్నదాన సౌకర్యం కలదు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి..



నేటి నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగే శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయుచున్న భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేసాం. బ్రహ్మో త్సవాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్వకుర్తి సీఐ నాగార్జున, ఊరుకొండ ఎస్సై వీరబాబు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం.

- ఈవో సత్య చంద్రారెడ్డి.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం..



బ్రహ్మోత్సవాలను ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. ఏలాంటి అవినీతి అక్రమాలు చోటు చేసుకోకుండా దేవాలయాన్ని అందరి సహకారంతో అభివృద్ధి పరుస్తాం. ధ్వజస్తంభం ప్రతిష్టిస్తామని.. కలశాలు ఏర్పాటు చేస్తాం. బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణకు, తాజా, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు.

- ఆలయ చైర్మెన్ నారెడ్డి సత్యనారాయణరెడ్డి

కాలిపోయిన మొక్కలు..



నవతెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు పెంచుతుంటే మరో పక్క పెరిగిన మొక్కలను కాలిపోతున్నా ఎవరూ పట్టించుకోలేని సంఘటనలు మండలంలో చోటుచేసుకుంటున్నాయి. దీంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేరకుండా పోతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పెరిగిన మొక్కలకు రక్షణ కరువైన పరిస్థితి దాపరిచిందని ప్రజలు తీసుకుంటున్నారు. ఓబ్లాపూర్ గ్రామం నుండి నారాయణపేట కు వెళ్లే రహదారి పక్కన ఓబ్లాపూర్ గ్రామ సమీపంలో మంటలు చెలరేగడంతో హరితహారం కార్యక్రమంలో భాగంగా గతంలో నాటిన దాదాపు 20 మొక్కలు కాలి పోయాయి. నాటిన మొక్కలపై జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది సంబంధిత అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా ఉండడంతోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుని మొక్కలు కాలిపోతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. మొక్కలకు రక్షణ లేకుండా పోయిందనే విమర్శ మండలంలో వ్యక్తం అవుతుంది. గత వేసవి కాలంలో మొక్కలు కాలిపోయిన సంఘటనలు గతంలో జరిగినట్లు మండలంలో ప్రచారంలో ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

'రెండు లక్షల రుణమాఫీ చేయాలి'



నవతెలంగాణ - ఊట్కూర్

రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, అలాగే వడ్లు అమ్మిన రైతులకు బోనస్‌ను కూడా వేయాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చింతా రవికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ప్రకటించినప్పటి నుంచి ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా రాలేదని , అటువంటి రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని , లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని, అలాగే వడ్లు అమ్మిన రైతులకు రూ.500 బోనస్ కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిజ్వార్ గ్రామంలో దాదాపు 100కు పైగా రెండు లక్షల రుణమాఫీ కాని రైతులు ఉన్నారని పేర్కొన్నారు. అటు రైతులకు తక్షణమే రెండు లక్షల రుణ మాఫీని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటరెడ్డి, బొడ్డప్పల, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, ఎం.బాలప్ప, డోలిమాంజనేయులు, గోపాల్ రెడ్డి, పి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- తెలంగాణ ఉద్యమనాయకుడు రామలింగం



నవతెలంగాణ - మక్తల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇచ్చి ఇప్పుడు పేద ప్రజలను జిరాక్స్‌ల పేరుతో రాష్ట్ర వ్యాప్త ంగా తప్పుడు సమాచారం సేకరించి ప్రజ లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. మక్తల్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాలలో చాలామందికి ఇందిరమ్మ ఇళ్లలో సర్వే చేసి ఫోటోలు తీసుకొని రేషన్ కార్డుల వివరాలు తెలుసుకొని గతంలో ఈ వివరాలపై అనేకమైన పలుమార్లు లబ్ధిదారులు అప్లై చేసిన మళ్లీ ప్రజా పాలనలో ఎవరి పేరు అయితే లేకుంటుందో మళ్లీ అప్లై చేయాలని చెప్పడం విడ్డూరమని అన్నారు. అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలలైనా ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా పేద ప్రజలకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వయాన తెలంగాణ ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు తన నోటితోనే అనేక సభల్లో రైతు భరోసా రూ.15,000 ఎకరాకి ఇస్తామని చెప్పి , ఇప్పుడు ఎకరాకు రూ.12000లు ఇస్తామని చెప్పడం దుర్మార్గమని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు పేద ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీస్తూనే ఉంటామని అన్నారు.

అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి : డీఎస్పీ



నవతెలంగాణ - మక్తల్

ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) నారాయపేట జిల్లా కమిటీఆధ్వర్యంలో ఆ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో ధర్మ సమాజ్ పార్టీ పోస్ట్ కార్డ్ ఉద్యమంలో భాగంగా ప్రజలతో జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జెండా ఆవిష్కరణల వద్ద భారత రాజ్యాంగ ప్రతిమ, డాక్టర్. బీఆర్ అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని డిమాండ్ చేస్తూ అయ్యప్ప డిగ్రీ కళాశా ల విద్యార్థులతో ఉత్తరాలు రాయించి సీఎం రేవంత్‌రెడ్డి పోస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పొర్ల డేవిడ్, శివ రాజ్, శామ్,మూర్తి, బలిజ వీరేష్, సూర్యప్రకాష్, వగ్గుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు ..

కొత్త రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు

- వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్,ఏఈఓలు

నవతెలంగాణ - నవాబ్ పేట

రైతు భరోసా పథకం కోసం కొత్త రైతుల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ సంబంధించిన క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు పేర్కొన్నారు. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ వచ్చిన కింద తెలిపిన రైతులు రైతు భరోసా అప్లికేషన్ ఫారం,పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ (పాస్ బుక్ రాని వాళ్ళు ధరణిలో రిజిస్ట్రేషన్ రోజు ఇచ్చిన డ్రాఫ్ట్ పాస్ బుక్ అయిన సరిపోతుంది) పట్టాదారు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లతో సంప్రదించాలని కోరారు .ఈ సారి రైతు భరోసా కట్ ఆఫ్ తేది 01-01-2025 తరువాత పట్టాలు అయిన రైతుల పేర్లు ఈ సీజన్లో వారి పేర్లు రాలేని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఇప్పటివరకు రైతు భరోసా డబ్బులు అకౌంట్ లో పడుతున్న రైతులు ఎలాంటి జిరాక్సు ఇవ్వాల్సిన అవసరంలేదు అని గుర్తుచేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- తహసీల్దార్ చింతా రవి



నవతెలంగాణ - ఊట్కూర్

అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తహసీల్దార్ చింతా రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో రైతు వేదిక భవనంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నివేదికను చదివారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారుల పేర్లు జాబితాలో లేకుంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అన్నారు. అనంతరం ప్రజలు నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే..

విలువలను పెంపొందించుకోలి

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి,

జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థి దశ నుంచే .. విలువలను పెంపొందించుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ,రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశానుసారం.. సోషల్ ఫోరం సహకారంతో జిల్లా స్థాయిలోని ఓటు హక్కు, రోడ్డు భద్రత అనే అంశాల పట్ల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలను జెడ్పీ డిప్యూటీ సీఈఓ జ్యోతి, జిల్లా విద్యాధికారి గోవింద రాజులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలని క్రమం తప్పకుండా ఓటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చున్నారు. అంతే కాకుండా విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం ద్వారా గొప్ప నాయకులుగా అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. డీఈఓ గోవింద రాజులు మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు పట్ల రోడ్డు భద్రత అంశాలపై అవగాహన పెంచుకొని ఉత్తమ సమజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి రాజేంద్ర కుమార్, సాంఘిక శాస్త్రం ఫోరం అధ్యక్షుడు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి కనకప్ప, ఉపాధ్యక్షుడు శివశంకర్, సోషల్ ఫోరమ్ నాయకులు లక్ష్మణ్, నర్సప్ప, శ్రీనివాస్, నర్సింహ, అంజయ్య అశోక్, బాల రాజ్, వెంకటేష్, మహమ్మద్, మల్లికార్జున్, పారు బాయ్, నర్సమ్మ ఇతరఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





రోడ్డు నిబంధనలు పాటించాలి :ఎస్ఐ

నవతెలంగాణ - ఊట్కూర్

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలని ఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో ఎస్ఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా దరించేలాగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేలా చూడాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ జరిమానాలు అనేవి వాహనదారులకు ఒక హెచ్చరిక లాంటిదని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.

ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ చెరువులో శుక్రవారం మత్స్యకారులు చేపలు పట్టి హైదారాబాద్ మార్కెట్‌కు ఎగుమతి చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిందని, ఆ పథకం ద్వారా చేప పిల్లలను చెరువులలో విడిచిపెట్టడం తద్వారా ముదిరాజు లకు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలోని మత్స్య కారులు చేపల పెంప కం విషయంలోనూ, పంపిణీ విషయంలోనూ సాంప్రదాయ పద్ధతులకు బదు లుగా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న కొత్త విధానాలను అలవర్చు కోవాలని, ముఖ్యంగా చేపల మార్కెటింగ్ విషయంలో ముందుండాలని అన్నారు. తెలంగాణలో పెరిగినటువంటి చేపలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డి మాండ్ ఉన్నందువల్ల గ్రామీణ మత్స్య సహకార సంఘాలు వినియో గించుకున్నప్పుడే మత్స్యకారులు లక్షాధికారులు కాగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు గుడిసే వెంకటప్ప, ఉపాధ్య క్షులు మూలింటి రాజు, మాజీ సర్పంచ్ బాలగారి నరసింహులు, నీలి శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

నేరస్థుడికి 6ఏళ్ల జైలు శిక్ష..

రూ. 60 వేల జరిమాన : డీఎస్పీ ఎన్.లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

పాకనాటి బుచ్చిరెడ్డి తండ్రి పాపిరెడ్డి, ధమగ్నపూర్ గ్రామం, చిన్న చింత కుంట మండలం, మహబూబ్ నగర్ కు చెందిన వ్యక్తి ఇతని కుమారుడు చనిపోయిన వ్యక్తి పురుషోత్తం రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి వయస్సు 18 సం.లు మృతుడు అయిన నా కొడుకు జిన్నారం గ్రామం, మరికల్ మండలంలో నా కూతురు, అల్లుడు వద్ద ఉండే వాడు అతను 29- 6 - 2021 న తెల్ల వారుజామున కందూరు రవీందర్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన పొలంలో పందుల కొరకు పెట్టిన కరెంట్ షాక్ తగిలి మరణించాడని, నిర్లక్ష్యంగా కరెంటు పెట్టి తన కొడుకు మృతికి కారణమైన రవీందర్ రెడ్డి పై చర్య తీసుకోవాలని అప్పటి ఎస్సై మొహమ్మద్ నాసర్ కు ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శివకుమార్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టు లో చార్జిషీట్ వేయగా ప్రస్తుత సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై రాములు ఆదేశాల నిమిత్తం కోర్ట్ లైజనింగ్ అధికారి ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, కోర్టు డ్యూటీ అధికారులు ఆర్. హనుమంతు, శ్రీధర్ లు కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ కోర్టులో వాదనలు వినిపించగా నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుని పై నేరము నిరూపణ అయినందున శుక్రవారం తేది 24 -1 - 2025 న ఆ వ్యక్తికి 6 సం.ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రు. 60 వేలు జరిమాన విధించడం జరిగిందని పేట డీఎస్పీ నల్లపు లింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బా గా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లను డిఎస్పీ అభిన ందించి ఎస్పీ యోగేష్ గౌతమ్‌చే రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోండి

- వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి



నవతెలంగాణ - ఊట్కూర్

జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఈవో గణేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో రైతు వేదిక భవనంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రేషన్ కార్డు ఇంద్రమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాను చదివి వినిపిస్తుండగానే కొంతమంది తమ పేర్లు లేకపోవడంతో ప్రజలు అసహానికి గురైపోయి సమావేశంలో ఒక్కసారిగా అధికారులు ప్రజలు ఏమంటున్నారో తెలియని పరిస్థితి నెలకొన్నది. గ్రామంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ ఎవరికి తెలియాకుండా వేసుకున్నారని కొందరు ఆరోపించారు. దీంతో ఒక్కసారిగా సమావేశంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సమావేశం దగ్గర ప్రజలు ఒక్కసారిగా గుమ్ము గుడిపోవడంతో ప్రజలు అధికారులతో వాగ్వాదాలకు దిగారు. దీంతో కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అనంతరం వ్యవసాయ శాఖ ఈవో గణేష్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ కార్యదర్శి తోపాటు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

- డీఎస్పీ ఎన్.లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

ఏబీవీపీ నారాయణపేట ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద, సరస్వతి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహించిన డీఎస్పీ ఎన్.లింగయ్య డా.రాజేశ్వరెడ్డి, ఏబీవీపీ విభాగ్ ప్రముక్ రామచందర్ లు కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్యఅతిథి డీఎస్పీ ఎన్.లింగయ్య మాట్లాడుతూ ప్రస్తుత నేటి సమాజంలో విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని, ఓడిన వారు కృంగి పోరాదని మరింత పట్టుదలతో ప్రయత్నించి గెలుపొందాలని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో ఆడాలని డీఎస్పీ అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయరాదని 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ చేయాలని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటినుంచి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవం క్రీడా పోటీల ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడులు అవుతుందని జాతీయ స్థాయి క్రీడలలో గెలుపొంది భారత దేశ పేరు విశ్వ వ్యాప్తి చేయాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రామచందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా క్రీడోత్సవం అనే కార్యక్రమం తీసుకొని రావడం వలన విద్యార్థులు మానసిక శారీరకంగా దృఢం గా ఉంటారని అన్నారు. నేటి సమాజం లోని విద్యార్థులు, మొబైల్ గేమ్స్ కు అలవాటు పడి, డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడకుండా వారిని సరైన మార్గంలో ముందుకు సాగేలా గ్రౌండ్ గేమ్స్ కు ఆడటం వలన వారికి అన్ని విధాలుగా దృఢంగా ఉంటారనే నేపథ్యంలో క్రీడలు నిర్వహించారని అన్నారు అన్ని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి జ్ఞాన భిక్ష పెట్టిన దేశమని విదేశీయులు వందల సంవత్సరాలు దోచుకున్న తరగని సంపద మన దేశం సొంతమని అలాంటి దేశాన్ని విచ్చిన్నం చేయడానికి కొన్ని శక్తులు పని గట్టుకుని ప్రచారం చేస్తున్నాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని పోరాడాల్సిన బాధ్యత ఈ దేశ యువతరం మీద ఉన్నదని అన్నారు. సర్వమత సమ్మేళనంలో మానవతా తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ధీశాలి స్వామి వివేకానందను మరియు నేతజీ సుభాష్ చంద్ర బోస్ లను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఖేలో భారత్ క్రీడోత్సవం 2025 సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి డిఎస్పి లింగయ్య, సీఐ, ఎస్ఐ డా.రాజేశ్వర్ రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందచేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | జనవరి 25, 2025 | www.navatelangana.com

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేనా..?

- ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు అసంతృప్తి
- సంక్షేమ పథకాల అర్హుల జాబితా ఎంపికలో పలు అనుమనాలు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి గ్రామ ంలో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభ ప్రభుత్వ అధికారుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామప్రజలు హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ పథకాల లబ్ధిదారుల జాబితాను అధికారులు గ్రామ సభలో విడుదల చేశారు. అయితే అధికారులు విడుదల చేసిన జాబితాలో కొంతమంది అర్హులైనప్పటికీ పేర్లు రాలేదనిఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పేర్లు రానివారి నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ప్రభుత్వం వితంతువులు, వికలాంగులు, కార్మికులకు, ట్రాన్స్ జెండర్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలోఅది అమ లు కాలేదని చాలామంది ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబి తా ఇందిరమ్మ , ఆత్మీయ భరోసా , సంక్షేమ పథకాల జాబితాపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. వీటిపై ఉన్నతాధికారులు స్పందించి మళ్లీ విచారణ చేసి అర్హులను ఎంపిక చేయాలని ప్రజలు కోరారు.

పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ప్రధానోపాధ్యాయుడు



నవతెలంగాణ - గట్టు

ఎల్ టీ ఐ మైండ్‌ట్రీ ఫౌండేషన్ భవిష్యభారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గొర్లఖాన్ దొడ్డి గ్రామ ంలో శుక్రవారం పాఠశాలలో క్లీన్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. పాటశాల ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు స్కూలు ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం క్లాస్ రూమ్ ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే విద్యార్థులకు సుచిశుభ్రతపై వివరించారు. విద్యార్థులు తినే ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కుని తినాలని శుభ్రంగా ఉండాలన్నారు.విద్యార్థులకు శానిటైజర్ ,మాస్కులు హ్యాండ్ బ్లౌజులు అందజే శారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు . అనంతరం పారిశుధ్య కార్మికులకు ఎల్ టీ ఐ మైండ్‌ట్రీ భవిష్య భారత్ తరపున పారిశుద్ధ కార్మికు లను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, ఆశా వర్కర్లు, అంగ న్వాడీ టీచర్స్ , పారిశుద్ధ్య కార్మికులు, భవిష్య భారత్ టీం నుంచి పీఎస్ ఓ ముని స్వామి, సీఓపరమేష్, ఆచారి, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమానత్వం సాధ్యం


- గద్వాల జిల్లా సోషల్ వర్కర్ లక్ష్మిదేవి



నవ తెలంగాణ - గట్టు

సమాజంలో బాలికలను సమానంగా చూడాలన్నా.. సమా నత్వం రావా లన్నా.. చదువుతోనే సాధ్యమవుతుందని గద్వాల జిల్లా సోషల్ వర్కర్ లక్ష్మిదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య టీ ఏ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా సోషల్ వర్కర్ లక్ష్మీదేవి హాజరై మాట్లాడుతూ బాలికలు చదువు కుం టేనే జీవితంలో అనుకున్నది సాధించగలరని అన్నారు. బాలికలు నిర్ణయం తీసుకునే అధికారం రావాలంటే బాలికలకు చదువు ఒక్కటే మార్గమని అన్నారు. బాలికలు ఏ అవకాశం ఇచ్చిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకోగలరని అన్నా రు. ఈ కార్యక్రమం లో గట్టు మండల తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమా ఖ్య మండల కమిటీ కన్వీనర్ స్పందన, జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ నరసింహులు గౌడ్ కో కన్వీనర్ సువర్ణ, సభ్యులు శ్రావణి, యమున, నందిని, వీణ తదితరులు పాల్గొన్నారు.

పీజీ సెంటర్‌ను సందర్శించిన న్యాక్ బృందం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పీజీ సెంటర్‌ను న్యాక్ పీర్ బృందం శుక్రవారం సందర్శించింది. వారికి పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. పీజీ సెంటర్ గద్వాల విద్యార్థునులు కోలాటాల ప్రదర్శనలు, బోనాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం న్యాక్ పీర్ బృందం సభ్యులు ఆచార్య అన్నస్వామి నారాయణమూర్తి, డా. జయశ్రీ, పాలమూరు విశ్వవిద్యాలయం సభ్యులు డా. నాగం కుమార స్వామి గార్లు పత్రాలు, రిజిస్టర్స్, పరిశోధనా పుస్తకాలు, తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్ రెడ్డి, సినియర్ అధ్యాపకులు బండర పల్లి అరవింద్, ఐక్యూఏసీ కోఆడినెటర్ డా.కె.మహేందర్, డా. మంగళగిరి శ్రీనివాసులు, డా. గోపినాథ్ రాథోడ్, గణేష్, డా. రవి శేరిన్, ఆంజనేయులు అధ్యాపక బృందం , బోదనేతర సిబ్బంది, విద్యార్థులు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



నవతెలంగాణ - అలంపూర్

ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించనున్న జోగుళాంబా అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు, ఫిబ్రవరి 25 నుండి మార్చి 1వ తారీకు వరకు బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి మహోత్సవాలకు రావలసిందిగా మంత్రి జూపల్లి కృష్ణారావును, జోగులాంబ కలెక్టర్ బీ.ఎం. సంతోష్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లకు శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార, చైర్మన్ బి. నాగేశ్వర్ రెడ్డిలు ఆహ్వాన పత్రికను అందజేశారు. బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు జయరాముడు, జగన్మోహన్ నాయుడు, నాగ శిరోమని, చంద్ర శేఖర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, గోపాల్, సరస్వతి, జి. వెంకటేశ్వర్లు, ఉప ప్రధాన అర్చకులు, ఎక్స్ ఆఫీసియో సభ్యులు డి. ఆనంద్ శర్మ, అర్చకులు ధనుంజయ శర్మ, విక్రాంత్ శర్మ, వెంకట కృష్ణ శర్మ, జూనియర్ అసిస్టెంట్ కే. చంద్రయ్యాచారి పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

- ప్రసూతి వైద్యురాలు డాక్టర్ వనిత

నవతెలంగాణ - గట్టు

మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో శుక్రవారం భవిష్య భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రసూతి వైద్యురాలు వనిత తుమ్మల చెరువు లో గర్భిణులను పరిశీలించిన వారికి మెడిసిన్ అందజేశారు. అలాగే గర్భిణీ స్త్రీ లకు బీపీ హెచ్ బి టెస్టులు చేశారు. గర్భిణులు పాటించవలసిన జాగ్రత్తలపై ఆమె వివరించారు. ఆరోగ్యకరమైన జీవన శైలీని అవలంబించడం కీలకం, ఎందుకంటే చిన్న అనారోగ్య అలవాట్లు కూడా మీ పుట్టబోయే బిడ్డ శ్రేయస్సును దెబ్బతీస్తాయని, మొదటి త్రైమాసికంలో పిండం వేగవంతమైన అభివృద్ధి క్లిష్టమైన కాలం, ఇది అధిక ప్రమాదాన్ని కలిగి ఉంటుంది గర్భస్రావం. శిశువు ఎదుగుదలకు తోడ్పడటానికి అనిశ్చితులను తగ్గించడానికి వివిధ జాగ్రత్తలను గమనించడం చాలా అవసరం అని అన్నారు. ఆరోగ్యకరమైన గర్భధారణ ప్రయాణాన్ని ఎలా నిర్ధారించుకోవాలో అన్వేషిద్దాం అని అన్నారు.గర్భధారణ సమయంలో, తల్లి బిడ్డ ఇద్దరినీ రక్షించడానికి కొన్ని జాగ్రత్తలు పాటించడం చాలా ముఖ్యం. పరిగణించవలసిన ముఖ్యమైన చర్యలు ఇక్కడ ఉన్నాయిధూమపానం పొగతో నిండిన పరిసరాలకు బహిర్గతం చేయడం మానుకోవాలన్నారు. పచ్చి లేదా తక్కువగా వండని మాంసం చేప లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం బాల రాజ్ రాగిణి, జిలాని, ఆశాకార్యకర్త విజయలక్ష్మి, శ్రీదేవి, హాలింపాషా పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ - గట్టు

కేటీదొడ్డి మండలం సుల్తాన్ పురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవికి రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుప తయ్య జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో శు క్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి అండగా నిలిచి, వైద్య ఆరోగ్య సమస్యల కారణంగా ఆర్థిక సహాయ నిధిగా అందజే స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, ధరూర్ రవి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య ఆలూరు రవి, శంతన్న, నర్సిములు, బంగీ నవీన్ పాల్గొన్నారు.

పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : మంత్రి

- అమృత్ 2.0 నీటి పథకానికి శంకుస్థాపన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల మున్సిపల్ పరిధిలో వచ్చే 50 సంవత్సరాల వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా అమృత్ 2.0 పథకం కింద చేపట్టే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలో నది అగ్రహారం ఫిల్టర్ బెడ్ వద్ద అమృత్ 2.0 పథకం ద్వారా మంచి నీటి సరఫరా అభివృద్ధి పనులకు గద్వాల్ స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.ఆర్ మల్లు రవి, కలెక్టర్ బీ.ఎం సంతోష్ తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం అత్యంత ప్రధానమైనదని, గద్వాల్ మునిసిపాలిటీలో తాగునీటి సమస్యల పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద రూ. 63.25 కోట్ల వ్యయంతో నీటి సరఫరా అభివృద్ధి పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిం దని అన్నారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 28.75 కోట్లు, రాష్ట్ర ప్రభు త్వం, మున్సిపల్ సంస్థలు రూ. 34.50 కోట్ల భాగస్వా మ్యంతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే 50 సంవత్సరాల వరకు గద్వాల పట్టణ ప్రజలు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. ప్రాజెక్టు పనులను అత్యుత్తమ నాణ్య తతో, శాస్త్రీయ పద్ధతుల్లో ప్రణాళిక బద్ధంగా చేపట్టి వీలై నంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమాల కింద ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలను ఈ సందర్భం గా వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. రైతుల కోసం రూ. 2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ ల వరకు ఉచితంగా విద్యుత్, రూ.500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం సబ్సిడీ వంటి పథకాలపై మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమా ణాలను మెరుగుపరచడంలో, ఆర్థిక భారం తగ్గించడంలో, సమాజంలో సమగ్ర అభివృద్ధిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలులోకి వచ్చిందని, గద్వాల్ పట్టణ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా లక్ష్యంగా ఇది రూపు దిద్దుకుందన్నారు. సాంకేతికతను ఉపయోగించి నీటిని లిఫ్ట్ చేయడం,పైపుల ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మెగా కాంట్రాక్టు అధికారులకు ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇళ్ల పథకం,రైతు భరోసా,రేషన్ కార్డ్ కోసం దరఖాస్తులు స్వీకరించ బడుతా యన్నారు.ఈ పథకాల ద్వారా ప్రతి అర్హుడుకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకుం టామన్నారు. ప్రభుత్వం అందించిన ఆరు హామీలు ప్రజల సంక్షేమానికి మైలురాయిగా నిలుస్తాయని, ప్రతి పథకాన్ని సమర్థంగా అమలు చేసి ప్రజలకు ఆర్థిక, సామాజిక అభివృద్ధి కల్పిం చడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిర్వహించబడుతుందని,ఈ పథకం ద్వారా గద్వాల ప్రజలకు నాణ్యమైన మంచి నీటి సరఫరా కల్పించ బడుతుందని తెలిపారు. ప్రస్తుతం గద్వాల్ పట్టణంలో ఉన్న వాటర్ స్కీమ్ గత 40 సంవత్సరాల క్రితం అమలులోకి వచ్చిందని అన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ఈ పథకం 50 సంవ త్సరాల పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో గద్వాల్ ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చూడ డం అమృత్ 2.0 పథక ప్రధాన లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బీ. ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్. కేశవులు, మున్సి పల్ వైస్ చైర్మన్ బాబర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పబ్లిక్ హెల్త్ ఈ ఈ. విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమీ షనర్ దశరథ్, కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై గద్వాల నియోజకవర్గం గద్వాల మండలంలోని పూడూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహి ళలు ఫ్రీ బస్సు ,రూ. 500ల సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్‌ల ఉచిత కరెంటు, రుణమాఫీ వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన నాలుగు పథకాలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందులో రైతు ఆత్మీయ భరోసా, ఇంది రమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులోని గతంలో గ్రామ సభలో నమోదు చేసుకోలేనివారు ఎవరైనా ఉంటే మరొక అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు . గ్రామ సభలో ఎవరికైనా రాలేని వారు ఉంటే .మండల కార్యాలయంలో ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో కూడా నిజమైన నిరుపేదలకు నివాసం లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 కేటాయించడం జరిగింది. ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇల్లు లేని వారికి, వికలాంగులకు, ఒంటరి మహిళలకు , ట్రాన్స్ జెండర్,ప్రాధాన్యత కల్పించడం జరుగు తుంద న్నారు. ఇందిరమ్మ ఆత్మీయ పథకంలో గ్రామంలో భూమిలేని వారికి 20 రోజులు పాటు ఉపాధి హామీ ఉన్న వారికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు కూడా జారీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులో పేర్లను ఎక్కించు కొనడానికి కూడా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. కొత్తగా వివాహం చేసుకున్న వారికి కూడా రేషన్ కార్డును అందించే విధంగా కృషి చేయ డం జరుగుతుందన్నారు. త్వరగా రేషన్ కార్డు వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగరావు, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి,సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ , మాజీ జెడ్పీ టీసీలు ప్రభాకర్ రెడ్డి ,రాజశేఖర్ ,ఆలయ కమిటీ డైరెక్టర్ వీరేష్, నాయకులు అజయ్, లక్ష్మీకాంత్ రెడ్డి, పూడూరు శ్యామ్ రెడ్డి, కేశవరెడ్డి, నరేందర్ రెడ్డి, వెంక టిరెడ్డి, రఘునాయుడు, పూడూరు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మల్దకల్

తెలంగాణ రాష్ట్ర ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పై నిర్వహించిన గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మల్దకల్ మండల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు పథకాలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇంది రమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంట్రారాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి సీతారామ రెడ్డి, సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో వైఎస్ ఛైర్మన్ విష్ణు, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న మండల నాయకులు అజయ్, తూం కృష్ణ రెడ్డి గోపాల్ రెడ్డి, శివారెడ్డి, నరసింహ రెడ్డి, వెంకటన్న, రాజు, యాకోబు ,నర్సింహులు , లక్ష్మన్న, నరేందర్ మధు నాయకి, రాముడు, జీవన్ రెడ్డి ఆంజనేయులు, రాధాకృష్ణ రెడ్డి, పరుశురాముడు, తిమ్మరాజు, జిల్లా కాంగ్రెస్ యూత్ సెక్రటరీ ప్రవీణ్, యూత్ మండల అధ్యక్షుడు తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



18ఏళ్లకే..ఓటర్లుగా నమోదు చేసుకోండి

- జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యువతీ, యువకులు18ఏళ్లకే ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘనీ సూచించారు. 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రాక్టీసింగ్ హై స్కూల్‌లోజిల్లాలోని అన్ని యాజమాన్యాలు, విద్యార్థులకు ఉప న్యాసం, వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. జాతీయ ఓటర్ దినో త్సవం ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి ఓటర్లు అని, విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు ఎన్నికల ప్రక్రి యకు సంబంధించిన అన్ని విషయాలు తెలుసు కోవాలని, ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడం చాలా కీలకమని, ఓటును ప్రలో భాల కురి కాకుండా మంచి వ్యక్తులకు ఓటేయాలని, 100శాతం పోలింగ్ జరగాలని, 18ఏళ్లకే విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. 15 జాతీయ ఓటర్ దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి డీఈఓ కార్యాలయంలో డీఈఓ బహుమతులను ప్రదానం చేశారు.

విజేతలు వీరే..

ఉపన్యాస పోటీల్లో కృష్ణప్రియు ప్రాక్టీసింగ్ హై స్కూల్, గద్వాల, శిరీష జెడ్పీటీసీ పాల్వాయి, వ్యాసరచనలో నవితు జెడ్పీహెచ్ఎస్ ధరూర్, నేతాజి. ప్రాక్టీసింగ్ హై స్కూల్ గద్వాల, క్విజ్‌లో శివ శంకర్, లక్ష్మీ ప్రాక్టీసింగ్ హై స్కూల్ గద్వాల, ఎస్ ఫర్హాన్, కిశోర్ ధరూర్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారులు హంపయ్య, శాంతి రాజు, అధికారి, డీసీఈబీ టీఎం సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్వాయి లక్ష్మీ నారాయణ, కొండాపురం ప్రతాప్, విజయ్ భాస్కర్ రెడ్డి, , శ్రీహరి, మహే ందర్, రాజు సాగర్, రహీమత్, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

మృతదేహాలకు నివాళి



నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రానికి చెందిన సంఘం శివప్ప గురు వారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, రామకృష్ణ రెడ్డి మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్ రాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, ఆలయం కమిటీ డైరెక్టర్, వీరేష్, యువ నాయకులు రాజప్ప, సంతోష్, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన సవారి తల్లి గోకరమ్మ అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెందింది. బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు.. బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఆమె స్వగృహానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు , వీరేష్ గౌడు, పుణ్యమూర్తి , తిరుమలేష్, కె.కె. కురువ కిష్టన్న, శ్యామ్ రాజ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. శుక్రవారం అయిజ మండ లంలోని ఉత్తనూర్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సందర్భంగా తీసుకున్న 75 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయని బాధితులను కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే ఆన్‌లైన్ చేసి వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ప్రజలకు పథకాలు ఇచ్చే ఉద్దేశం లేకనే ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం ఆన్‌లైన్ చేయకుండా మోసం చేయడం దుర్మార్గం అన్నారు.ఎన్నిసార్లు మీరు గ్రామసభల ద్వారా దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. గతంలో తీసుకున్న దరఖాస్తులు ఎక్కడికిపోయాయని, అసలు మీకు ప్రజలకు పథకాలు అందించే ఉద్దేశం ఉందా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రజల నుంచి ఏ దరఖాస్తులు తీసుకోకుండా రైతుబంధు, రైతు బీమా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు అందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ సభల పేరుతో ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా దరఖాస్తులు చేసుకుంటేనే ఇస్తామనడం ప్రజలను మోసం చేయడమే నన్నారు. ఇంతవరకు రైతు లకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని. ప్రజా పాలనలో తీసుకున్న దరఖా స్తుల ప్రకారమే ప్రతికుటుంబానికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం కాదు రా బంధుల రాజ్యం అని, కాంగ్రెస్ పార్టీ అంటేనే నయా వంచన, దగా, మోసం, కుట్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వీ మండల అధ్యక్షుడు మత్తాలి, రాజు, దరఖా స్తుదారులు గంగన్న, రంగ దాస్, నర్సిములు, అల్లా భాష, రామాంజనేయులు, శ్రీరాములు, రఘుల్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.